మానవ మృగాలను ఉరితీయాలి కొవ్వొత్తులతో నిరసన

విశాలాంధ్ర-కవిటి: కలకత్తాలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలపై అత్యంత కిరాతకంగా అత్యాచారంచేసి చంపిన మానవమృగాలను తక్షణమే ఉరితీయాలని ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలో గల పిపైజి పుట్టుగ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు గ్రామస్తులు ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు దేవదాస్, గ్రామస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ కలకత్తా నగరంలో ఓ వైద్య విద్యార్థిని పై జరిగిన భయంకరమైన సంఘటన యావత్తు ప్రపంచము తలదించుకునేలా సంఘటన జరిగిందని అన్నారు. సంబంధిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారం రోజుల్లో సంబంధిత మానవ మృగాలను బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేషెంట్లపై ఆర్థిక భారం వేస్తే కఠిన చర్యలు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కార్పొరేట్ ఆసుపత్రులకు ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద వైద్యం తీసుకొనే పెషెంట్లపై ఆర్థిక భారం వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి పేషెంట్ల నుండి ఏ విధమైన నగదు వసూలు చేయకుండా వైద్యం చేయడంపై కార్పొరేట్ ఆసుపత్రులతో శనివారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేషెంట్లపై ఆర్థిక భారం వేయకుండా నాణ్యమైన, మెరుగైన వైద్యం అందించాలన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఆసుపత్రుల్లో చేరే పేషెంట్లకు నాణ్యమైన, మెరుగైన వైద్యం అందించే బాధ్యత ఆరోగ్య మిత్ర బాధ్యత వహించాలన్నారు. పేషెంట్స్ ఎవరైనా ఫిర్యాదు చేస్తే సమావేశం రోజున సమావేశానికి ఫిర్యాదు చేసే పేషెంట్లను కూడా పిలవాలని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కో ఆర్డినేటర్ ను ఆదేశించారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాశరావు మాట్లాడుతూ ఆసుపత్రుల్లో పేషెంట్లకు వైద్య పరీక్షలు చేసే చార్జీలు డిసిప్లే చేయాలన్నారు. సెకండరీ పరీక్షలకు పేషెంట్ల నుండి నగదు వసూలు చేయరాదని చెప్పారు. ఫైర్, బయోమెడికల్ వేస్టేజ్ మేనేజ్ మెంట్ లపై కలెక్టర్ ఆరా తీయగా రెయిన్పో కి ఇస్తున్నట్లు ప్రకాశరావు తెలిపారు. పేషెంట్లు ఆసుపత్రులకు వైద్యం నిమిత్తం వస్తే అక్కడ ఆ వైద్యం లేకపోతే ఎక్కడైతే ట్రీట్ మెంట్ ఇస్తారో ఆ ఆసుపత్రుల పేర్లు ఖచ్చితంగా తెలిపాలన్నారు. భోజనం మెనూలో పాలు, పళ్లు ఉన్నట్లు చూడాలని చెప్పారు. 108 సర్వీసులను పక్కాగా వినియోగించాలని వివరించారు. వివిధ ఆసుపత్రుల పై ఫిర్యాదులు గూర్చి ఆయన ఆడుగగా ఫిర్యాదులపై కో ఆర్డినేటర్ కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రాజ్యలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీకాంత్, కార్పొరేట్ ఆసుపత్రులకు సంబంధించి ప్రతినిధులు జెమ్స్ నుండి జనరల్ మేనేజర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, కిమ్స్ నుండి సోమేశ్వరరావు, మెడికవర్ నుండి మేనేజర్ శివ కుమార్, తదితర ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలోని పరిశ్రమలు భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలని, పరిశ్రమల్లో పనిచేసే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండేలా, వారి ఆరోగ్యానికి హాని లేకుండా ఎలా పని చేయాలో తెలిపేలా యజమానులు తమ కార్మికులకు సరైన సమాచారం, సూచన, శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. జిల్లాలో అన్ని పరిశ్రమలు దీనిపై రానున్న రెండు వారాల పాటు సంపూర్ణ శిక్షణ ఇవ్వాలని స్పష్టంచేశారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఆయన జిల్లాలోని భారీ, మధ్య తరహా పరిశ్రమల ప్రతినిధులతో అత్యవసర సమావేశంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తో కలసి మాట్లాడారు. పారిశ్రామిక యూనిట్లలో రసాయన ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు. అమోనియా, క్లోరిన్, ఎల్పీజీ, బ్యూటెన్ వంటి మండే స్వభావం ఉన్న వాయువులను పెద్ద పరిమాణంలో వినియోగించే పరిశ్రమల్లో కట్టుదిట్టమైన భద్రత ప్రమాణాలు ఉండాలని, ఎప్పటికప్పుడు భద్రతా ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించాలని, ఇప్పటికే పూర్తిచేసిన తనిఖీల నివేదిక ఆధారంగా అన్ని పరిశ్రమలు మార్గదర్శకాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల కాలంలో విశాఖ జిల్లాల్లో పలు పరిశ్రమల్లో భద్రతా వైఫల్యాల కారణంగానే ప్రమాదాలు వాటిల్లాయని, అలాంటి వాటిని కట్టడి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని వివరించారు. సమర్థవంతమైన రసాయన విపత్తు నిర్వహణ, అలాగే సంక్షోభ ప్రతిస్పందనకు పూర్తి బాధ్యత తీసుకోవాలని చెప్పారు. ప్రణాళిక విభాగం, సెర్చ్, రెస్క్యూ యూనిట్, ఉపశమనం, పునరావాసం, కమ్యూనికేషన్, రవాణా, లాజిస్టిక్, చివరిగా అత్యవసర సమయంలో అన్ని వైద్య సదుపాయాలను ఏర్పాటువంటి అంశాలపై ఆయన సమీక్ష చేశారు. సమావేశానికి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉమా మహేశ్వరరావు, ఏడీ రమణారావు, జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి మోహనరావు పర్యావరణ శాఖ ఇంజనీర్ రామారావు నాయుడు, ఇంకా రెడ్డిస్ లాబొరేటరీస్, యునైటెడ్ బ్రేవరెస్, నాగార్జున అగ్రికెమ్, అరబిందో ఫార్మా, ఆంధ్రా ఆర్గానిక్, స్మార్ట్ కెమ్ టెక్నాలజీ, విశాఖ డెయిరీ, సరాఖ లాబ్ పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే గొండు శంకర్
- సాఫీగా గార మండల సర్వసభ్య సమావేశం



విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన శనివారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీ సీలు అడిగిన పలు ప్రశ్నలకు వివిధ శాఖల అధికారులు సమాధానమిచ్చారు. గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చించారు. పలు గ్రామాలకు బస్సు సౌకర్యం కావాలని కోరారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ మండల అభివృదికి అధికారులు కలిసికట్టుగా సాగాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికటుగా పనిచేసి మండలాన్ని అభివృది చేయాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉందన్నారు. కావున అధికారులు, వైద్యులు గ్రామాల్లో పారిశుద్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని అలాగే పీహెచ్‌సీల్లో మందులు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. శివారు ప్రాంతాలకు కూడా సాగునీరు అందించి రైతులను ఆదుకుంటామని తెలిపారు. రైతులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటామని ఈ సందర్భంగా చెప్పారు. అదేవిధంగా ఎన్ ఆర్ ఈ జీఎస్ పథకం కింద కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలన్నారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని ప్రజలకు మురుగు సమస్య లేకుండా చేయడం తమ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకు వెళేలా అధికారులను కోరారు. విద్యా, వైద్యం పేద ప్రజలకు అందేలా అధికారులు నిరంతరంగా కృషి సారించాలన్నారు. ప్రతి గ్రామంలో నాణ్యమైన 24 గంటల విద్యుత్ నిరంతరంగా అంద చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ, ఎంపీడీవో, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వారం రోజులుగా బత్తిలి ఆర్అండ్‌బి రోడ్ లో ప్రయాణికుల పాట్లు

బిళ్ళుమడ వద్ద రోడ్డు. భారీ గోతుల్లో దిగబడుతున్న వాహనాలు





విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరు బత్తిలి ఆర్ అండ్ బి రోడ్ భాగ అధ్వాన్నంగా ఉన్న విషయం తెలిసిందే ఈ రోడ్డు లో బిళుమడ వద్ద వంశధార కాలవా వంతెన సమీపంలో రోడ్డు వంద మీటర్లు మేర గుంతలుగా మారాయి ఇక్కడ భారీ వాహనాలు దిగబడిపోతున్నాయి. వర్షాలు కూడా పడుతున్నాయి రోడ్ అక్కడ మయ్యమయ్యుంది. దీంతో బస్ లు బిలుమడ వద్దే ఆగిపోతున్నాయి. బత్తిల్లి, గురండి, కాట్రగడ్డ, బత్తలి అక్కడ నుండి ఒడిస్సా ప్రాంతాలు కువెళ్లవలసిన ప్రయాణికులు ఇబ్బందులు అన్ని ఇన్ని కావు వారం రోజులుగా బస్‌లు బత్తిలి వెళ్ళలేదు ఇప్పటికైనా ఆర్ అండ్ బి శాఖ, అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

ప్లేట్లెట్స్ తో పాటూ రక్త దానం

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట మండలంతో పాటుగా కంచిలి, కవిటి మండలాల్లో విష జ్వరాలతో పాటుగా డెంగ్యూ జ్వరాలు అధిక సంఖ్యలో ఉంటూ ప్రభుత్వ ఆసుపత్రలతో పాటుగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక సంఖ్యలో రోగులు చికిత్స పొందుతూ కొందరు ప్లేట్‌లెట్స్‌తో పాటుగా రక్త లోపంతో బాధపడుతూ డాక్టర్ల సలహా మేరకు ఎస్ ఎస్ సేవా ఫౌండేషన్ ముందుకు వచ్చి సహాయం అంటే మేము ఉన్నాం అంటూ సకాలంలో ప్లేట్ లెట్స్, రక్తం అందజేస్తూ ప్రాణ దాతలుగా నిలుస్తున్న ప్రాణదాతల సేవలపై స్థానికులు, డాక్టర్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో సోంపేటలో ఎస్ఎస్ సేవా ఫౌండేషన్ సేవా సభ్యులు చేస్తున్న సేవలు గొప్పవిగా చెప్పవచ్చు. ప్రతీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్వర పీడుతులను బాసటగా నిలుస్తూ డాక్టర్స్ సలహాలు సూచనలు మేరకు ఎస్ఎస్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ దుద్ది శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రోగులకు బాసటగా అవసరం ఉన్న వారి ఆచూకిని డాక్టర్స్ ద్వారా సమాచారం తెలుసుకొని సకాలంలో ప్లేట్ లెట్స్, రక్తం అందజేస్తూ ప్రాణ దాతలుగా నిలుస్తూ గత రెండు రోజుల్లో సేవా సంస్థ సభ్యులు పలాసపురం గ్రామంకు చెందిన విక్కీ 10వ సారి ఓ నెగిటివ్ బ్లడ్, మరియు ఉద్దానం బ్లడ్ బ్యాంకు సహకారంతో ఇరవై యూనిట్స్ రక్తం అందజేసి రోగుల పాలిట బాసటగా, తలసేమియా పాపకి ఇవ్వడంపై స్థానికులు ఉద్దానం ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జే ఆర్ పురం ఎస్ఐ గా చిరంజీవి

విశాలాంధ్ర-రణస్థలం: జేఆర్ పురం ఎస్ఐ గా బాధితులు చేపట్టి చిరంజీవి ఎచ్చెర్ల స్టేషన్లో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై జేఆర్ పురం పోలీస్ స్టేషన్‌కు శనివారం బాధితులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలో ను పర్యవేక్షించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. జేఆర్ పురం పురం లో పనిచేసిన ఎస్ఐ గోవిందరావు ను వీఆర్‌ఏ పంపించారు.

వర్సిటీల్లో విద్యార్థులకు ఉపయోగపడేలా డిజిటలైజేషన్ ప్రక్రియ



విశాలాంధ్ర-ఎచ్చెర్ల: రాష్ట్రంలోని యూనివర్సిటీలన్నీ డిజిటలైజేషన్ జరిగి, కచ్చితమైన డేటాబేస్ కలిగి ఉండాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మ సఖ్య కార్యదర్శి సౌరబ్ గౌర్ అన్నారు. ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని వర్సిటీల వీసీలతో వర్చువల్ విధానంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సర్టిఫికేట్లు, మార్కుల జాబితాలన్నీ డిజిటల్ లాకర్లో పొంద పర్చాలన్నారు. స్కానింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి విద్యార్థి కేంద్రీకృతంగా సేవలు అందించాలన్నారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. రామ్మోహనరావు మాట్లాడుతూ అన్ని వర్సిటీలు డిజిటల్ విధానానికి తగిన సెక్యూరిటీనీ ము oదుగానే చేపట్టాలన్నారు. బీఆర్ యూ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని మాట్లాడుతూ ఈ వర్సిటీలో 2021లో ప్రారంభించిన డిజిటల్ లాకర్ సిస్టమ్ను ఇటీవల కాలంలో మరింత వేగవంతం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్పర్సన్ ప్రొఫెసర్ పి.ఉమామహేశ్వరి, కార్యదర్శి వై.నజీర్, బీఆర్ఎయూ తరపున రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ విద్య కై అవగాహన : ఎంఈవో

విశాలాంధ్ర-హిరమండలం: కొన్ని కారణాలవల్ల పాఠశాల స్థాయిలో నిలిచిపోయిన, చదువులను ఓపెన్ స్కూల్ ద్వారా విధిగా కొనసాగించాలని, మండల విద్యాశాఖ అధికారి, కె. రాంబాబు కోరారు. శనివారం సాయంత్రం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణంలో, ఓపెన్ స్కూల్ అడ్మిషన్లపై నిర్వహించిన, అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి వ్యక్తి, కనీసం ఇంటర్మీడియట్ విద్య, పూర్తి చేయాలని ఆయన సూచించారు. పదో తరగతి లోపు చదువుకొని, చిన్నచిన్న ఉద్యోగాలు గాని లేదా ఇతర పనులు గాని చేస్తున్న వ్యక్తులు మరియు రాయడం, చదవడం, వచ్చిన ప్రతి వ్యక్తి ఏ విద్య అర్హత లేకపోయినా, ఈ ఓపెన్ స్కూల్ విధానం ద్వారా చదువుకోడానికి ప్రభుత్వం ఎంతో సౌలభ్యం కల్పించిందని, ఆయన వివరించారు. ఇందుకోసం అడ్మిషన్లను, హిరమండల ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద, ఏపీ ఆన్లైన్లోనూ జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈనెల 28 వరకు ఇటువంటి అపరాధ విషయం లేకుండా నిర్దేశించిన ఫీజుతో అడ్మిషన్లు పొందవచ్చని, ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం తమ సిబ్బందితోపాటు, మండలంలో గల ఉపాధ్యాయులు సి.ఆర్. ఎం. టీ .లు, సచివాలయ ఉద్యోగులు, విధిగా బాధ్యత వహించి ఓపెన్ స్కూల్ ద్వారా అడ్మిషన్లను పెంచాలని, ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ సిబ్బందితోపాటు, పలువురు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పాతపట్నం ఎం ఆర్ పి కార్యాలయం



విశాలాంధ్ర-జలుమూరు: నియోజకవర్గ కేంద్రం పాతపట్నం మండల విద్యాశాఖ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. స్లాబ్ పై పెచ్చులు ఊడినందున కార్యాలయంలో సిబ్బంది ఉపాధ్యాయుల కూర్చోవడానికి భయాందోళన చెందుతున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. కొన్ని దశాబ్దాలుగా ఇటువంటి దౌర్భాగ్య పరిస్థి ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే ఇటువంటి కార్యాలయాన్ని మరమ్మతులు చేయించాలని లేదా నూతన భవనం మంజూరు చేయాలని స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావును పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

సెప్టెంబర్ 3,4,5 తేదీల్లో ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్



విశాలాంధ్ర-నరసన్నపేట: ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వచ్చే సెప్టెంబర్ నెల 3,4,5వ తేదీల్లో విజయవాడలో అందరికీ నైపుణ్యం కల్గిన విద్య, మెరుగైన వైద్యం, ఉద్యోగం ఉపాధి అవకాశాల కల్పనపై మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ నిర్వహించబడుతుందని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కొన్న శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మన దేశ భవిష్యత్‌లో యువత పాత్ర ప్రధానమైనదని, యువతలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను, దేశభక్తి, ప్రజాస్వామ్య ఆలోచనలను, నైతిక విలువలను, మానవత్వాన్ని మేలుకొల్పడానికి అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా విజయవాడలో మూడు రోజుల పాటు నిర్వహించే వర్క్‌షాప్‌లో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, పరుచూరి రాజేంద్రబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నక్కి లెనిన్‌బాబు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో 26జిల్లాల నుండి యువకులు, యువజన సమాఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొని, వర్క్‌షాప్‌ను విజయవంతం చేయాలని శ్రీనివాసరావు కోరారు.

పాఠశాలస్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలి



విశాలాంధ్ర-పొందూరు: పాఠశాలస్థాయిలో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా నాణ్యమైన క్రీడాకారులను తయారుచేయడానికి గ్రిక్స్ పోటీలు ఉపకరిస్తాయని మండల విద్యాశాఖాధికారి పి. రాజారావు అన్నారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు మండలకేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయులతో గ్రిక్స్ పోటీలపై సమావేశం నిర్వహించారు. క్రీడల ద్వారా విద్యార్థులలో స్పోర్ట్స్ స్పిరిట్ వస్తుందని అన్నారు. వచ్చే నెల 10 వతేదీన మండల క్రీడాకార్యదర్శి కింతలి పీడి ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, 11వ తేదీన ఖో-ఖో, టెన్నికాయిట్, 12 వ తేదీన బాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని వ్యాయా మ ఉపాధ్యాయులు క్రీడాకా రులను ఎంపికచేసి శిక్షణ ఇవ్వాలని సూచించారు.

కళలు అంతరించ కూడదు...

-ఇంటాక్ ఆధ్వర్యంలో చైతన్య సదస్సు - శ్రీకాకుళం శాఖ కన్వెనర్ నూక సన్యాసిరావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: సాంప్రదాయ సిద్ధాంతాలను తె లియజేసే కళలు అంతరించి పోకూడదని సాంస్కృతిక రంగా లకు శ్రీకాకుళానికి ప్రత్యేక స్థాన ముందని పలువురు వక్తలు తెలిపారు. అంతరించిపోతున్న కళలు, చేతివృత్తుల అంశంపై భారత జాతీయ కళలు, సంస్కృ తి వారసత్వ సంస్థ న్యూ ఢిల్లీ (ఇంటాక్) శ్రీకాకుళం శాఖ కన్వెనర్ నూక సన్యాసిరావు ఆధ్వర్యంలో స్థానిక రెడ్ క్రాస్ ఆవర ణలో గల స్కిల్ డెవలప్మెంట్ కాయలయం లో శనివారం జరిగాయి. ఇందులో భాగంగా శాఖ కన్వెనర్ నూక సన్యాసిరావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో చాలా సంస్కృతి సాంప్రదాయ కళలు ఉన్నాయని ఖాదీ చేతి వృత్తులు పరిరక్షణ కోసం అందరం కలసి పని చెయ్యాలని పిలుపునిచ్చారు. అలా కాకుండా వారసత్వపరంగా గాని, సామాజిక మా ధ్యమాలలో గాని, ప్రభుత్వ పరంగా గాని, స్వచ్ఛంద సంస్థ ల సహకారంతో గాని ప్రజలలో కి తీసుకొని వెళ్ళాలని తెలియ జేశారు. పి.జగన్ మోహన్ రావు, జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు రామ లింగేశ్వర రావు, సూరంగి మోహన రావు, ఎం. ప్రసాద రావు, కె. రమణ మూర్తి, పొన్నాడ రవి కుమార్, విష్ణు మూర్తి తదితరులు కళలు, వాటి అవసరాలపై ప్రసంగించారు. అనంతరం సాంస్కృతి క గీతాలు, నృత్యాలు సిడి ని వక్తలుచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాధవి, సీఈఓ మన్యం సహజ ఉత్పత్తి దారుల కంపెనీ బి. శంకర్ రావు, సీ ఈఓ సిక్కోలు చేనేత ఉత్పత్తి బి.అప్పల నాయుడు, ఉర్లం శివతేజ, నాటకరంగ నటీమణి రాజేశ్వరి, పొందూరు ఖాదీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల వేషధారణలతో ఘనంగా కృష్ణాష్టమి



విశాలాంధ్ర-సోంపేట: పట్టణంలోని రవీంద్రభారతి ఉన్నత పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలతో ఎంతగానో అలరించగా డీన్ వి.నాగరాజు, ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో కమనీయంగా వేడుకలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె.సింహాచలం కృష్ణాష్టమి వేడుకల విశేషాలను వివరించారు. శ్రీకృష్ణుడి జన్మ రహస్యాన్ని, అవతార ఉద్దేశ్యాన్ని, భగవద్గీత ప్రాముఖ్యతను వివరించారు. చక్కనైన వేషధారణలతో విద్యార్థిని విద్యార్థులు అనేక నృత్య గానాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

మృతుడు ప్రదీప్ కుటుంబాన్ని పరామర్శించిన జనసేన

విశాలాంధ్ర-పొందూరు: అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఘటనలో మృతిచెందిన హంస ప్రతిఫ్ (ప్రశాంత్) కుటుంబానికి శనివారం జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్ర మోహన్ తో కూడిన జనసేన నేతలు శనివారం పరామర్శించారు. పిన్న వయస్సులోని ప్రశాంతిని కూల్పోవడం దురదృష్టం గా భావించారు. ఇంటికి పెద్ద దిక్కుగా నిలిచిన ప్రశాంత్ ను కోల్పోవడం కుటుంబానికి బాధాకరమన్నారు. చిన్నపిల్లలు ఇద్దరూ దురదృష్టవంతులగా భావించారు. హంస కుటుంబం జనసేన అభిమానులుగా పార్టీ ఆదరిస్తుందని ఆయన అన్నారు. ప్రశాంత్ తల్లిని ఆయన ఓదార్చారు. బిడ్డడు లేని లోటు ఏ ఒక్కరూ పోల్చలేరని, పిల్లలని తన కొడుకుగా చూసుకొని ధైర్యంగా ఉండాలని ఆమెను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్, జనసేన సీనియర్ నేత హంస బాబి, శ్రీకాకుళం జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నంనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు ఎలకల రమణ,పొందూరు మండల జనసేన నాయకులు ముళ్ళ హరినాథ్, బెల్లానా శివ, సిమ్మి నాయుడు, జర జాపు గణేష్ జనసేన అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల హెచ్‌ఎంకు మెమో ...

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిన్నం నాయుడుకు విద్యాశాఖాధికారులు మెమో జారీ చేశారు. కాశీబుగ్గ ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా ఎగ్జామినేషన్ అసిస్టెంట్ కమిషనర్ ఆలీ ఖాన్, టెక్కలి ఇన్చార్జి డిప్యూటీ విద్యాశాఖాధికారిణి విజయ కుమారి, శ్రీకాకుళం బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు వాగ్దేవి సందర్శించారు. కాశీబుగ్గ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికపై అదే తరగతి చదువుతున్న విద్యార్థి వేదింపులకు గురిచేస్తున్నట్లు బాలిక తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ బృందం పర్యటించి వివరాలు సేకరించారు. బాలిక, విద్యార్థిని పక్కపక్కనే పెట్టి విచారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలిక తండ్రి పిర్యాదు చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నం నాయుడు స్పందించలేదని విషయం మా పరిశీలనలో తేలిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడుకు స్పష్టమైన నివేదిక ఇవ్వాలని చార్జ్ మెమో జారీ చేశామని చెప్పారు.

దాడిలో గాయపడ్డ యువకుడు మృతి వైసీపీ నేతల ఆందోళన



విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఎచ్చెర్ల మండలం ఫరీద్ పేట గ్రామంలో ఈ నెల 18వ తేదీన రాత్రి జరిగిన దాడిలో గాయపడిన కూన ప్రసాద్ (25) అనే యువకుడు విశాఖపట్నంలోని కేజీహెచ్ లో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతిచెందాడు. ఆ రోజు రాత్రి 11.15 గంటల సమయంలో మోటారు బైక్పై బహిర్భూమి కోసం వెళ్తున్న వైసీపీ సానుభూతి పరుడైన ప్రసాద్ను అప్పటికే మాట ని కాసిన కొంతమంది దాడి చేశారు. దీంతో పరుగులు తీసిన ప్రసాద్ సమీపంలోని ఓ దాబాపైకి వెళ్లగా.. అక్కడికి కూడా వెళ్లి అతన్ని కర్రలతో కొట్టారు. తలకు తీవ్రగాయమైన ప్రసాద్ను తొలుత శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించగా, అక్కడి నుంచి విశాఖపట్నంలోని కేజీహెచ్కు తరలించారు. కేజీహెచ్లో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతిచెందాడు. కేజీహెచ్లోనే పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని స్వగ్రామమైన ఫరీద్పేటకు అంబులెన్సు సాయంత్రం తీసుకువచ్చి దహనసంస్కారాలు చేశారు.

కొయ్యరాళ్ల జంక్షన్ వద్ద వైసీపీ నేతల ఆందోళన

కూన ప్రసాద్ మృతదేహం స్వగ్రామానికి తీసుకువస్తున్నారన్న విషయం తెలుసుకుని వైసీపీ నేతలు అక్కడికి చేరుకుని ఆం దోళనకు దిగారు. మాజీ శాసనసభ్యుడు గొర్లె కిరణ్ కుమార్, ఎంపీపీ మొదలవలస చిరంజీవి, వైసీపీ నేతలు సనపల నారాయ ణరావుతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు కొయ్యరాళ్ల జంక్షన్ వద్ద ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి వాహనం లోపలికి వెళ్లకుండా రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సంస్థ టనకు బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. కూటమి ప్రభుత్వం 3 నెలల పాలనలో ఇలాంటి హత్యారాజకీయాలు పెరిగి పోయాయన్నారు. ప్రసాద్ అనే యువకుడు నిర్దాక్యంగా చంపారని, ఈ సంఘటనలో మొక్కుబడిగానే అరెస్టు చేశారన్నారు. ఇలాంటి చర్యలతో భయభ్రాంతులు సృష్టించడం సరికాదన్నారు.

భారీగా పోలీసు పహారా: పరీద్పేట గ్రామంలో భారీగా పోలీసు పహారా కొనసాగుతోంది. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకోకుండా శనివారం ఉదయం నుంచే పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు. డీఎస్పీలు శ్రీనివాసరావు, శేషాద్రి, సీఐలు అవతారం, ప్రసాద్. పైడపనాయుడు, ఇమ్మాన్యుయల్ రాజుతో పాటు ఏడుగురు ఎస్ఐలు, 75 మంది పోలీసు సిబ్బంది గ్రామంలో అల్లర్లు జరగకు oడా పర్యవేక్షించారు. గ్రామంలో విద్యా కమిటీలు ఎన్నికలు జరిగినప్పటి నుంచి గ్రామంలో

డీఏపీ, పొటాష్ ఎరువులు కరువు

నిరీక్షిస్తున్న రైతులు మించిపోతున్న సమయం

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట పరిసర ప్రాంతాల్లో ఖరీఫ్ వ్యవసాయదారులకు ఎరువుల సమస్య తీవ్రంగా మారింది. యూరియా తప్పా డీఏపీ, పొటాష్ ఎరువులు సక్రమంగా లభించకపోవడంతో రైతులు ఎంతగానో నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వం తొలిదశలో కొద్దిపాటి రైతులకు మాత్రమే డీఏపీ అందజేసినప్పటికి మిగతా చాలా మంది రైతులు డీఏపీతో పాటు పొటాష్ ఎరువులు లభించక తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. మండలంలో వరినాట్లు దాదాపుగా పూర్తయ్యాయి. వరినాట్లు పూర్తయ్యి కొన్ని చోట్ల నెలరోజులు, మరికొన్నిచోట్ల 20 రోజులు గడచినప్పటికి తొలిదశలో చల్లాల్సిన రసాయనిక ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేక రైతులు లబోదిబోమంటున్నారు. వ్యవసాయ శాఖ సిఫార్సుల మేరకు ఎకరా వరి పంటకు 50 కిలోల డీఏపీ, 20 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ వేయాల్సి ఉంది. వీటిలో రైతు సేవా కేంద్రాలు, డిసిఎంఎస్ ఏజెన్సీ ద్వారా ప్రస్తుతం యూరియా మాత్రమే అందుబాటులో ఉంది. మండలంలో వేలాది ఎకరాల్లో ఈ ఏడాది వరిసాగు చేపడుతున్నారు. అటువంటి రైతాంగం పైన పేర్కొన్న మూడు రకాల ఎరువులను కలిపి చల్లాల్సి ఉండడంతో డీఏపీ, యూరెట్ ఆఫ్ పొటాష్ అందుబాటులో లేక యూరియా బస్తాలు ఇంటి వద్ద నిల్వ చేసుకుంటూ ఎదురుతెన్నులు చూస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల వద్ద విశాలాంధ్ర యూరియా కొరత గూర్చి ప్రస్తావించగా మరికొద్ది రోజుల్లో ఎరువులు రాబోతున్నాయని పేర్కొనడం గమనార్హం. గత పదిహేను రోజులుగా రైతులకు ఇదే సమాధానం ఎదురు కావడంతో వారంతా తీవ్ర అసహనానికి గురౌతున్నారు. వ్యవసాయ శాఖ తీరుపై తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారు. సకాలంలో ఎరువులు చల్లకపోతే పంట ఎదుగుదలపైన, దిగుబడులపైన తీవ్ర ప్రభావం చూపిస్తుందని పేర్కొంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం సత్వరం ఎరువులు అందించకపోతే పంట కోసం చేసిన పెట్టుబడులు వృథా అవుతాయని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు.

వంట గదిలో నుండి మంటలు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలో చిన్న నారాయణపురం గ్రామంలో శనివారం మధ్యాహ్నం ఓ వంట గదిలో నుండి గ్యాస్ లీకై అయ్యి మంటలు చెలరేగాయి. దీని పై స్థానికులు వివరాల ప్రకారం.. ఓ ఇంట్లో నుంచి ఒక్కసారిగా వంట గ్యాస్ లీక్ అయింది. దానితో మంటలు చెలరేగి సమీప ఇంటికి వ్యాపించాయి. దీనిని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై మంటలు నివారణకు చర్యలు చేపట్టారు. అనంతరం, మంటలు అధికం అవుతున్న తరుణంలో అగ్నిమాపక సిబ్బంది కి స్థానికులు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటన ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం తప్పడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

మందస ఎస్ఐగా ఖాదర్ భాషా

విశాలాంధ్ర-మందస: మందస ఎస్ఐగా శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం డిపిటిసి శిక్షణ కేంద్రం నుంచి బదిలీపై రాగా మందస ఎస్ఐగా పనిచేసిన అనిల్ కుమార్ సారవకోట ఎస్ఐగా బదిలీపై వెళ్లారు. ఎస్ఐ భాషాకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు బాసటగా వైద్య శిబిరాలు

200మందికి వైద్య సేవలు

విశాలాంధ్ర-సోంపేట : మండలంలోని కొర్లాం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల వైరల్ జ్వరాలు అధికమవ్వడంతో శనివారం జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మంది వైద్యపరీక్షలు చేసి కంటి వ్యాధులు, బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొర్లాం గ్రామ సర్పంచ్ ప్రతినిధి రాంబుడ్డి గణపతి మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరాలు ద్వారా పేద వర్గాలను ఆదుకోవడం వారి మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు. వ్యాధి తీవ్రత ఉన్న వారికి శస్త్రచికిత్సలకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.శ్వేత, మేనేజర్ బి.చిన్నారావు, గుమ్మడి గోపి, ఉపసర్పంచ్ తామాడ వాసుదేవరావు, తామాడ మోహన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన కమిషనర్

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస పురపాలక సంఘం కమిషనర్‌గా పూజారి బాలాజీ ప్రసాద్ శనివారం భాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఏ.ఈ కె.అప్పల నాయుడు, బి.శృజన, టి.పి. ఎస్ హెచ్.వి. సత్యనారాయణ, ఆర్.ఐ డి.రామారావు, ఎస్.ఐ పి.రామారావు, అకౌంటెంట్ ఐ.సాయిరాం, కె.వి.సుబ్రహ్మ ణ్యం, పద్మనాభం తదితరులు స్వాగతం పలికారు. కొత్త కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన బాలాజీ ప్రసాద్ పురపాలక సంఘ అభివృద్ధికి అంకితమై పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తోటపాలేం విద్యా కమిటీ చైర్మన్ పుట్ట ఈశ్వరరావు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: తోటపాలెం విద్యా కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న ఎంపీయుపి స్కూల్ పరిసర ప్రాంతాలను స్థానిక యువత సహాయంతో శుభ్రపరిచారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాఠశాల నందు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా వారంలో ఒకరోజు స్థానిక యువత శ్రమదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మురళి, బి నాగేంద్ర, స్థానిక యూత్ ప్రెసిడెంట్ కల్లేపల్లి నాగరాజు, శంకర్, జగన్మోహన్, అప్పారావు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీనెలా రిపోర్టు పంపండి

విశాలాంధ్ర-జలుమూరు : ఇకనుండి జిల్లాలోని అన్ని పీహెచ్సీలు ప్రతి నెల 25వ తేదీ నాటికి "ఆశా ఆధారిత నివేదిక" రిపోర్టును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి పంపించాల్సి ఉంటుందని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వాన సురేష్ కుమార్ తెలిపారు. శనివారం జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నదూగాం, పెద్దదూగాం, లింగాలవలస సచివాలయ పరిధిలో ఎల్సిడిసి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో ఇకనుండి ఆశా కార్యకర్తల పాత్ర కీలకంగా ఉన్నందున వారు మరింత బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వక్ఫ్ ఆస్తులను కాజేయడానికే చట్ట సవరణలు

- కేంద్ర ప్రభుత్వం మైనార్టీల వ్యతిరేక చర్యకు పూనుకుంది
- వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై అఖిలపక్ష చర్చావేదికలో పలువురు వక్తలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లిమ్ మైనార్టీలను వక్ఫ్ బోర్డు నుండి తొలగించేలా ఉందని, ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం మైనార్టీల వ్యతిరేక చర్యకు పూనుకుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. నగరంలోని జామియా మసీదులో శనివారం వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై అఖిల పక్ష చర్చావేదిక నిర్వహించారు. జామియా మసీదు అధ్యక్షులు మహిబుల్లాఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ వేదికలో వక్తలు మాట్లాడుతూ ముస్లిమేతరులను వక్ఫ్ కమిటీలలో పెట్టాలని, వారికి కూడా హక్కులు కల్పించాలనటంలో కేంద్ర ప్రభుత్వ కపటత్వం బయట పడిందన్నారు. ముస్లిములపై చిత్తశుద్ధి ఉంటే సచార్ కమిటీ నివేదిక, రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫారసులపై పార్లమెంట్లో పెట్టి చర్చించి అమలు చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ముస్లిములనే లక్ష్యంగా చేసుకొని వారి ఆర్థిక, సాంఘిక, వాణిజ్య, విద్య, బాష, సంస్కృతిపై భౌతిక దాడులకు దిగుతోందని విమర్శించారు. వక్ఫ్ ఆస్తులను, హస్తగతం చేసుకోవడానికి అనేక కుట్ర పూరిత చర్యలకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. దేశంలో 9 లక్షల 20వేల ఎకరాలు భూమి వక్ఫ్ కింద ఉందని, దీని విలువ సుమారు ఒక లక్ష 20 వేల కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ భూములను కార్పొరేట్లు స్వప్రయోజన పరులు కాజేసేందుకు ఈ చట్ట సవరణ వాడుకో చూస్తున్నారని తెలిపారు. వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరుల్ని నియమించాలన్న సవరణ చేస్తున్నారని వక్ఫ్ కమిషనర్లను తొలగించి వారి స్థానంలో కలెక్టర్లను అధికారిక సర్వేయర్లుగా చేస్తూ సవరణ తీసుకొచ్చారు. దీని ఉద్దేశం ప్రభుత్వం నేరుగా కలెక్టర్ల ద్వారా వివాదాస్పద వర్ఫ్ భూమిని నిర్ధారించే అధికారాన్ని పొందుతుందని తెలిపారు. దీంతో వక్ఫ్ భూముల స్వభావాన్ని తమ ఇష్టారీతిన నిర్ధారించి, వక్ఫ్ పరిధి నుంచి తొలగించే ప్రయత్నం యదేచ్ఛగా బిజెపి ప్రభుత్వం చేయనుందన్నారు. కేంద్ర వక్ఫ్ కౌన్సిల్లో ఇప్పుడు అందరూ ముస్లింలే ఉన్నారని, ఆ నిబంధనను తొలగించేశారని పేర్కొన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు బార్ కౌన్సిల్ సభ్యులు పేరుతో ఎంతమంది నైనా ముస్లిమేతరులని నియమించే అధికారం కేంద్ర ప్రభుత్వం చేజిక్కించుకుంటోందని చెప్పారు. వక్ఫ్ ట్రిబ్యునల్స్ లో కూడా ఇంతవరకు ఒక ముస్లిం న్యాయకోవిదుడు ఖచ్చితంగా ఉండాలని నిబంధన ఉందని, ఇప్పుడు దాన్ని తొలగించేశారని ఈవిధంగా ముస్లింల దేవాదాయ వ్యవహారా లపై ముస్లిమేతరుల పెత్తనాన్ని ప్రతిష్టించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని తెలిపారు. ఇండియా కూటమి పార్టీలు పార్లమెంటులో తీవ్రంగా ప్రతిఘటించడంతో బిల్లును జాయింట్ పార్లమెంటరి కమిటీకి పంపినా అది తాత్కాలిక వెనకడుగు మాత్రమేనని గ్రహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిబుల్లాఖాన్, సురంగి మోహనరావు, రౌతు శంకరరావు, వీజీకె మూర్తి, భవిరి కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, గంజి ఆర్ ఎజ్రా, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్నా శ్రీనివాసరావు, కంత వేణు, గణేష్, పిసిని చంద్రమోహన్, బాదాన దేవభూషణరావు, భాషా తదితరులు పాల్గొన్నారు.

కుక్కల స్వైర విహారం... ప్రమాదాల్లో వాహనదారులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస పురపాలక సంఘ ప్రధాన రహదారులపై కుక్కలు స్వైర విహారం చేయ టంతో వాహనదారులు ప్రయా ణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎక్కువగా కుక్కల రోడ్డుకు అడ్డంగా పరిగెత్తడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటిని తప్పించ బోయి వాహన చోదకులు ప్ర మాదాల బారిన పడి ఆసుపత్రి పాలో అవుతున్నారు. కుక్కల నివారణకు ప్రభుత్వం నియమ నిబంధనలో వెలువరించి నిధు లు మంజూరు చేసినప్పటికీ కొంతమంది వాటిని పక్కదారి పట్టించా రన్న విమర్శలు ఉ న్నాయి. లక్షల్లో నిధులు కుక్క లను పట్టడానికి అయిందని బిల్లు చూపించి నొక్కేసినట్లు ఎమ్మెల్యే సమీక్షలో వెలుగు చూసింది. ప్రస్తుతం సీజన్ కావడంతో ఎక్కడ చూసినా కుక్కలు గుంపులు గుంపులు గా చేరుకొని ప్రయాణికులను ఇబ్బందికి గురి చేస్తున్నాయి. ప్రభుత్వం ఎన్ని నిబంధనలను విధించినప్పటికీ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా రోడ్లపై కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.మున్సిపాలిటీల్లో రోడ్లపై పశువులు, పెంపుడు కుక్కల ను వదలడం పై ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరించాలని అధికారులకు సంబంధిత శాఖ మంత్రి ఆదేశాలు కూడా జారీ చేశారు. అలాగే పశువులు, పెంపుడు కుక్కల వలన వాహ నదారులు,పాదచారులకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్న నేప థ్యంలో వాటి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించింది. అలాగే పెంపుడు జంతువుల ను రోడ్లపైకి వదలకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవా లేకుంటే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ మంత్రిత్వ శాఖ ఆదేశాలు అందించింది. రోడ్లపై సంచరించే పశువులు, పెంపుడు కుక్కలను మున్సిపా లిటీకి తరలించి యజమాను లకు జరిమానా వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ అన్ని మున్సిపాలి టీలకు ఆదేశాలు అందించి న ప్పటికీ అధికారుల నిర్లక్ష్య వై ఖరి కారణంగా చర్యలు చేప ట్టడంలో మెతక వైఖరి వహి స్తున్నారన్న విమర్శలు ఉన్నా యి. ఇటీవల కుక్కకాటుకు భలే చిన్నారి ఆసుపత్రిలో తీవ్ర ఇబ్బందులకు గురై చికిత్స పొందుతున్నారు. ఈ విషయ మై ఆముదాలవలస పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిన ప్పటికీ స్థానిక పోలీస్ అధికారి వ్యవహార శైలితో ఏ రకమైన చర్యలు చేపట్టలేదు. దీనిపై అధికారి నియంతృత్వ పోక డను ప్రజలు చేదరించు కున్నా రు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే గ్రామ సింహాలను కట్టడి చేయాల్సిన బాధ్యత అధికా రులపై ఉంది. ఇటీవల కుక్కల కట్టడకి ఖర్చుపెట్టిన లెక్కలు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఏమైనాప్పటికీ ప్రజా సంరక్షణ లో భాగంగా అటు పాలకులు ఇటు అధికారులు సమన్వ యంతో వ్యవహరించి సమస్యను పరిష్కరించి ప్రమాదాల బారిన ప్రజల పడకుండా కాపా డాలని కోరుతున్నారు.

స్వీయ పరీక్ష విధానంతో పని దినాలను వృధా చేయొద్దు : డిటిఎఫ్

విశాలాంధ్ర-పొందూరు : ఇటీవల సీర్ట్ వారు విడుదల చేసిన స్వీయ పరీక్ష విధాన షెడ్యూల్ 27 ఆగస్టు నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు జరుగుతున్న పరీక్షలు పాఠశాల పని దినాలను వృధా చేసే విధంగా ఉందని బీటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పూజారి హరి ప్రసన్న, పేడాడ కృష్ణా రావులు అన్నారు. తనకు కలిసిన విలేకరులతో మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం వరకు గల ఫార్మేటివ్ పరీక్ష విధానము మూడు పని దినాలలో నిర్వహించేవారని అయితే ఈ విద్యా సంవత్సరానికి ఫార్మేటివ్ పేరు మార్చి స్వీయ పరీక్షా విధానం (సెల్ఫ్ అసెస్మెంట్) పేరుతో నిర్వహిస్తున్న పరీక్షలను రోజుకి ఒకటి చెప్పున ఒక గంట మాత్రమే నిర్వహించే పరీక్షలను ఒకటి నుంచి ఐదు తరగతులకు ఐదు రోజులు, ఆరు నుంచి 10 తరగతుల వరకు ఏడు రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విధాన%శీ% విద్యార్థుల కాలాన్ని వృధా చేయడమే కాకుండా, పాఠశాల పని దినాలు కూడా నిరుపయోగమవుతాయన్నారుకావున గతంలో మాదిరిగా రోజుకు రెండు చొప్పున ఉదయం మధ్యాహ్నం మూడు పని దినాలలో సెల్ఫ్ అసెస్మెంట్ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

శర్వాణిలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్థానిక అరసవల్లి రోడ్లో నున్న 'శర్వాణి విద్యాలయ'లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సంస్థ వ్యవస్థాపకులు అంధవరపు సూరిబాబు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక శోభితంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమములో అనేక మంది బాలబాలికలు గోపికా సహిత శ్రీకృష్ణుని వేషధారణలతోను, పాటలతోను మరియు నృత్యాలతో అలరించారు. తదనంతరం 'ఉట్టి ఉత్సవం' జరిపి ప్రసాదమును అందరూ స్వీకరించి భక్తి భావంతో సేవించారు. ఈ సందర్భంగా అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ శ్రీ మహావిష్ణువు దశావతారాలలో అష్టమ అవతారమైన శ్రీకృష్ణుడు భగవద్గీతను అందించి ప్రపంచానికే జగద్గురువు అయినారని, భగవద్గీతను అవగాహన చేసుకుంటే మనల్ని మనం సంస్కరించుకోవటమే కాకుండా ప్రపంచానికే దిశానిర్దేశం చేసే సామర్థ్యం సాధ్యమవుతుందని, దుష్టశిక్షణ, శిష్టరక్షణతో మనిషి ఎలా జీవించాలో శ్రీకృష్ణుని అవతారం ద్వారా చూపించి అడుగడుగునా మానవత్వంలో దైవత్వాన్ని ప్రకటించిన శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్ర దినం శ్రీకృష్ణ జన్మాష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మిస్ట్రెస్ డా. కె. రేఖ, సంస్థ కరస్పాండెంట్ ఎ. ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధమ ప్రాధాన్యత

వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధమ ప్రాధాన్యత అని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.శనివారం సాయంత్రం సంతబొమ్మాళి మండల కేంద్రంలో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. దమ్మల వీధి కంద్ర వీధులు, బీసీ వీధులు, ఎస్సీ వీధుల్లో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి స్థానిక సమస్యలు ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ద్విచక్ర వాహనంపై స్థానికులతో కలిసి గ్రామంలో మంత్రి పర్యటించారు. స్థానిక ప్రజలతో కలిసి నివాసాల మధ్య ప్రజలతో మమేకమై తిరిగారు. సాగునీటి సమస్య, రహదారి సమస్యలు, మురుగు కాలువ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ కార్యాలయాల భవన సముదాయం ఒకే చోట ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయనతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

మూడు ఇసుక లారీలు, ఒక జేసీబీ సీజ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు లారీలు, ఇసుక లోడ్ చేస్తున్న ఒక జేసీబీని రెవెన్యూ అధికారులు శనివారం పట్టుకున్నారు. అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు శ్రీకాకుళం రెవిన్యూ డివిజనల్ అధికారి, శ్రీకాకుళం తహశీల్దార్ శ్రీకాకుళం మండలంలోని నది తీర ప్రాంతంలో వున్న సంబంధిత గ్రామ రెవిన్యూ అధికారులుకు పర్యవేక్షణ అధికారులుగా నియమించిన విషయం తెలిసిందే. వారు విధి నిర్వహణలో భాగంగా భైరి జంక్షన్ చుట్టుప్రక్కల పర్యవేక్షిస్తుండగా శనివారం ఉదయం సుమారు 04:30 గంటల ప్రాంతంలో భైరి జంక్షన్ నుండి గార, కళింగపట్నం వచ్చే మెయిన్ రోడ్లో బూరవెల్లి గ్రామం దగ్గరలో గల నది ప్రక్కన బూరవెల్లి గ్రామానికి చెందిన మళ్ల కిషోర్ కు చెందిన కొబ్బరి తోటలో ఉన్న ఇసుకను జేసీబీ సహాయంతో మూడు లారీలలోకి ఇసుకను అక్రమంగా లోడు చేస్తుండగా కరజాడ, భైరి గ్రామ రెవిన్యూ అధికారులు పోలీస్ వారి సహాయంతో పట్టుకున్నారు. వాటిని శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ కి అప్పగించారు. ఈ తనిఖీల్లో భైరి , కరజాడ, గ్రామ రెవెన్యూ అధికారులు, శ్రీకాకుళం రూరల్ పోలీసులు, గార మండలం చెందిన రెవిన్యూ అధికారులు ఉన్నారు.

వినాయక ఉత్సవానికి పందిరి రాట

విశాలాంధ్ర-పలాస : హిందువుల పండుగలో ప్రధమ పండుగ వినాయక చవితి ఈ పండుగ కోసం చిన్న పెద్దాయన తేడా లేకుండా అందరూ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తూ ఉంటారు. వినాయక చవితి ఉత్సవాలు జరిపేందుకు ముందుగా మండపం ఏర్పాటు చేసేందుకు పందిరి రాట వేయడం ఆనవాయితీగా వస్తున్న హిందూ సాంప్రదాయం. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ప్రతి ఏడాది జరుపుకునే విధంగా ఈ ఏడాది కూడా వినాయక ఉత్సవాలు జరిపేందుకు సిద్ధమైన కమిటీ శనివారం మండపం ఏర్పాట్లు భాగంగా సిద్ధి వినాయక పూజ కమిటీ ఆధ్వర్యంలో పందిరిలాట వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దువ్వాడ శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరు కాగా కమిటీ సభ్యులు సంపతిరావు జయంత్‌కుమార్, చింత. మాధవరావు, కొంచాడ రాజ్‌కుమార్ ఎస్.రాము, లక్ష్మణరావు, శ్రీరాములు, భగవాన్, బాబురావు, గిరి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్- క్షేత్ర ప్రచార శాఖ (శ్రీకాకుళం)తో కలిసి వర్సిటీలో శనివారం ఏక్ పేడ్ మా కే నామ్ పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలుష్యం రోజు రోజుకు పెరిగిపోతున్నట్లు చెప్పారు. మె ఎక్కలు విరివిగా పెంచడంతోనే పర్యావరణాన్ని రక్షించుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రర్ బ్యూరో కమ్యూనికేషన్- క్షేత్ర ప్రచార ఉత్తరాంధ్ర జిల్లాల అధికారి బి. తారకప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం అమలులో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ బి.అడయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. అనూరాధ, జర్నలిజం అధ్యాపకులు ఆర్.తిరుపతిరావు, జి.లీలాప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో మారుతీనగర్-2వ వీధిలో వున్న శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో శనివారం ముందస్తు శ్రీ కృష్ణ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన చిన్నారి విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషాధారణలతో పలువురుని ఆకట్టుకున్నారు. అనంతరం స్కూల్ నుండి పలు వీధుల్లో చిన్నారి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ సభ్యులు, బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మి, స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కవిటి : మండల కేంద్రంలో గల స్థానిక ఎస్విజె విద్యాసంస్థలు, శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్,పి వై జి పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేపట్టిన కృష్ణుడు, గోపిక వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులచే వుట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జలుమూరు: కృష్ణాష్టమి పర్వదిన సందర్భంగా ముందస్తుగా సారవకోట మండలం అవలింగి జెబిటి పాఠశాల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం విద్యార్థిని విద్యార్థులు పలు పుష్పాలతో శ్రీకృష్ణుడు చిత్రపటానికి గీశారు. పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన్ గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిని పలువురు తిలకించి ఆనందపడ్డారు. విద్యార్థి దశలోనే అనేక జాతీయ పండుగలు పర్వదినాలను చిత్ర రూపాల్లో వేస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

టెక్కలి: స్థానిక రవీంద్ర భారతి స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కె పద్మజ ఆధ్వర్యంలో చిన్నారులకి కృష్ణుడు, గోపికలు వేషాలుతో చేసిన అల్లరి చేష్టలు ఎంతగానో ఆలరించాయి. అనంతరం, నాత్యాలతో ఉటీ కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలతో స్కూల్ ప్రాంగణంలో కోలాహలం నెలకొంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెన్నార్లతో ఇటువంటి కార్యక్రమాలు చేయడం ద్వారా వారిలో మాతృ సంస్కారాన్ని పెంపొందించవచ్చని అన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో భాగంగా ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ వి నాగరాజు, స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: స్థానిక బ్రిలియంట్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకి కృష్ణుడు, గోపికలు వేషాలుతో చేసిన అల్లరి చేష్టలు ఎంతగానో ఆలరించాయి. అనంతరం, నాత్యాలతో ఉటీ కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలతో స్కూల్ ప్రాంగణంలో కోలాహలం నెలకొంది. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ రాజకుమార్, ప్రిన్సిపల్ శోభారాణి, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: మండలంలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో కృష్ణ అస్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. సోమవారం పాఠశాలలు సెలవు దినము కారణంగా శనివారం అంగరంగ వైభవంగా కృష్ణ అస్తమి వేషాదరణలతో ఆనందోత్సవంగా జరుపుకున్నారు. పొందూరు నెంబర్ వన్ పాఠశాలలు గొల్లబామ శ్రీకృష్ణ వేశాదరణలు ఆకట్టుకున్నాయి. మానసవేణి కాన్వెంట్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు కృష్టాస్తమి వేడుకలు జరిగాయి. శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలతో చూడముచ్చటిగా పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక పరిడవెళ్లే విధంగా మారింది.

నరసన్నపేట: ఈ నెల 26వ తేదీ నుండి సెప్టెంబర్ 2వ తేదీ వరకూ నరసన్నపేట పట్టణంలో నారాయణ స్కూల్ ప్రక్కన 8రోజులు పాటు నిర్వహించే శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తికి త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక, తలసముద్రం కమిటీ శనివారం ఆహ్వాన పత్రిక అందచేసింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు, శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకలకు శ్రీకాకుళం ఎంపి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు, మాజీ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్‌కు, జెడ్పీటిసి, చింతు అన్నపూర్ణకు, ఎంపిటిసి, దేవిడ్‌కు, నరసన్నపేట సిఐ, జె.శ్రీనివాసరావుకు ఆహ్వాన పత్రిక అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు, తిరుమల సాయి, కళ్యాణి, జ్యోతి, దిను, మౌనిక, గాయిత్రి, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వర్క్ అడ్జస్ట్మెంట్ కౌన్సిలింగ్‌ను సక్రమంగా నిర్వహించాలి

యు.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బమ్మిడి శ్రీరామమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 117జివోను రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని, ఈ హామిని దృష్టిలో పెట్టుకొని, 117జివో రద్దు చేసి, జివో నెంబర్-53ప్రకారం వర్క్ అడ్జస్టెంట్ సక్రమంగా అమలు చేయాలని యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు, లండ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, బమ్మిడి శ్రీరామమూర్తి అన్నారు. శనివారం డి.ఈ.వో, తిరుమల చైతన్యకు ఈ విషయమై వినతి పత్రాన్ని అందచేశారు. అనంతరం బాబూరావు, శ్రీరామమూర్తి మాట్లాడుతూ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా వుంటే వాటిని ప్రమోహన్ ద్వారా ఫిల్ చేయాలి గాని, మెధడాలజీ పేరుతో ఎస్టిటీలను పంపించటం గందరగోళంగా వుందన్నారు. అలాగే జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు పారదర్శకంగా ఇవ్వాలని, జిల్లా స్థాయి అవార్డులకు రెండు రోజులు టైం పెంచాలని, సర్వీస్ రెగ్యులైజేషన్లు వెంటనే చేయాలని కోరారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి, రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రవీంద్ర, జిల్లా కార్యదర్శులు, ఎస్.స్వర్ణకుమారి, జి.సురేష్, రాష్ట్ర కౌన్సిలర్, పొందూరు అప్పారావు, రెడ్డి త్రినాధరావు, బి.పురుషోత్తం, ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

రెంటికోట రేషన్ డిపో తనిఖీ

విశాలాంధ్ర-పలాస : పలాస మండలం రెంటికోట గ్రామంలో శనివారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిణి, శిశు సంక్షేమ శాఖ పీడీ బి శాంతి ప్రియా రేషన్ డిపోను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. డిపోలో నిల్వ ఉన్న సరుకులకు, రికార్డుకు సరిపోయింది లేదా పరిశీలించారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రికార్డులను తప్పనిసరిగా నిర్వహించాలని, ఇటువంటి అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. అనంతరం రెంటి కోట పరిధిలో ఉన్న మూడు అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచక పోవడంతో అంగన్వాడి కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై అలా జరగకుండా చూసుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలకు హెచ్చరించారు. అంగడి కేంద్రాలను సమయపాలన పాటించాలని, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆమెతో పాటు పలాస పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహాశీల్దార్ రవి కుమార్, విఆర్వో ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.